www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -23 బుధవారం 23 ఏప్రిల్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## యూపీఎస్సీ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల సత్తా

- యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్-2024 తుది ఫలితాలు విడుదల
- దేశవ్యాప్తంగా మొత్తం 1009 మంది అభ్యర్థులు ఎంపిక
- తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు
- ఇ. సాయి శివానికి 11వ ర్యాంక్, బన్నా వెంకటేశ్‌కు 15వ ర్యాంక్




2లో

## సౌదీ పర్యటనకు భారత ప్రధాని మోడీ

### జెట్ ఫైటర్లతో స్వాగతించిన సౌదీ

న్యూఢిల్లీ,ఏప్రిల్22**ప్రజావినికిడి,** ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం సౌదీ అరేబియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అరుదైన సందర్భం చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా ఆ దేశం మోదీని ప్రత్యేకంగా స్వాగతించింది. మోదీ ప్రయాణిస్తున్న విమానం సౌదీ అరేబియా గగనతలంలోకి ప్రవేశించగానే.. రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఎఫ్-15 విమానాలు దానిని అనుసరించి, సగౌరవంగా స్వాగతించాయి. **మిగతాది 2లో...**





## బాలికలు భళా

- ఇంటర్ ఫలితాల్లో 74శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటిన అమ్మాయిలు
- ఫస్టియర్‌లో65.96, సెకండియర్‌లో 65.65శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాల్లో అగ్రస్థానాన నిలిచిన మేడ్చల్, ములుగు జిల్లాలు
- రీకౌంటింగ్, రీవాల్యూయేషన్‌కు వారం రోజులు గడువు
- మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు ఉత్తీర్ణులైన
- డిప్యూటీ సిఎం భట్టి అభినందనలు

హైదరాబాద్:ఏప్రిల్22**ప్రజావినికిడి,** రాష్ట్ర ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడులయ్యాయి. ఈసారి ఫలితాల్లోనూ మళ్లీ బాలికలే ముందంజలో ఉన్నారు. ఈ పరీక్షల్లో మొదటి సంవత్సరం 65.96 శాతం ఉత్తీర్ణత సాధించగా, రెండో సంవత్సరం విద్యార్థుల్లో 65.65 శాతం మంది ఉత్తీర్ణతను సాధించారు.ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో 73.83 శాతం మంది బాలికలు ఉత్తీర్ణతను సాధించగా, సెకండియర్‌లో 74.21 శాతం బాలికలు పాస్ అయ్యారు. మరోవైపు ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో 57.83 శాతం బాలురు ఉత్తీర్ణత సాధించగా, రెండో ఏడాదిలో 57.31 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులు తమ ఫలితాలను tgbie.cgg.gov.in, results.eenadu.net వెబ్‌సైట్‌లలో తెలుసుకోవచ్చు. **మిగతాది 2లో...**

## జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులపై

# ఉగ్ర దాడి





### పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలో ఘటన

### 20 మందికి పైగా మృతి?

- జమ్మూ కశ్మీర్ లో దాడికి పాల్పడింది మేమే: టీఆర్ఎఫ్
- లష్కరే తోయిబా సంస్థకు అనుబంధంగా పనిచేస్తున్న టీఆర్ఎఫ్!
- ఉగ్రవాదులను వదిలే ప్రసక్తి లేదు
- హోంమంత్రి అమిత్ షాకు మోడీ ఫోన్
- ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని, అమిత్ షా

జమ్మూ కాశ్మీర్ఏప్రిల్22**ప్రజావినికిడి,** జమ్మూ కాశ్మీర్‌లో ప్రముఖ పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. దక్షిణ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పరిధిలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం మధ్యాహ్నం ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో 20 మందికి పైగా మరణించినట్టు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. మృతుల్లో విదేశీ పర్యాటకులు కూడా ఉన్నట్టు సమాచారం. కాగా, ఈ క్రూరమైన దాడికి తామే బాధ్యులమని పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ప్రకటించుకుంది. **మిగతాది 2లో...**



## మహేశ్ బాబుకు ఇడి నోటీసులు



2లో.




## ముగిసిన సిఎం పర్యటన

- నేడు హైదరాబాద్‌కు తిరిగి రాక
- హిరోషిమాను సందర్శించిన సిఎం బృందం
- అణుదాడి మృతులకు నివాళి

హైదరాబాద్,ఏప్రిల్22**ప్రజావినికిడి,**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు వచ్చాయి. ఇప్పటివరకు మొత్తం రూ.12,062 కోట్ల విలువైన **మిగతాది 2లో...**

## తెలంగాణలో ఠారెత్తిస్తున్న ఎండలు

### 45 డిగ్రీలకు చేరుతుందని హెచ్చరిక



2లో.

## ముక్కు నేలకు రాసి సిఎం రేవంత్ రాజీనామా చేయాలి



2లో.

## భూభారతి అమలు బాధ్యత కలెక్టర్లదే



4లో.

### కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి

హైదరాబాద్, ఏప్రిల్22**ప్రజావినికిడి,** ప్రభుత్వ ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్‌సకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# యూపీఎస్సీ ఫలితాల్లో తెలుగు విద్యార్థుల సత్తా

(మొదటి పేజి తరువాయి)

దేశవ్యాప్తంగా లక్షలాది మంది అభ్యర్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీఎస్ఈ) 2024 తుది ఫలితాలు వెలువడ్డాయి. ఈ మేరకు యూపీఎస్సీ మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ ఫలితాల్లో 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా, జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీ నుంచి 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఎంపికయ్యారు.కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్), ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్), ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) సహా 25కు పైగా సర్వీసుల్లోని వెయ్యికి పైగా పోస్టులు ఉన్నాయి.ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షల అనంతరం మొత్తం 2,845 మంది అభ్యర్థులు తుది దశగా జరగనున్న ఇంటర్వ్యూకు అర్హత సాధించారు. సివిల్ సర్వీసెస్ ఎంపిక ప్రక్రియలో భాగంగా 2024 జూన్ 16న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించగా, జులై 1న ఫలితాలు వెలువడ్డాయి. అనంతరం సెప్టెంబర్ 20 నుంచి 29 వరకు మెయిన్స్ పరీక్షలు జరిగాయి. వాటి ఫలితాలను డిసెంబర్‌లో ప్రకటించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులైన వారికి 2025 జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు రెండు సెషన్లలో ఢిల్లీలో ఇంటర్వ్యూలు నిర్వహించి తాజాగా తుది ఫలితాలను ప్రకటించింది.ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తమ సత్తా చాటారు. సాయి శివాని 11వ ర్యాంకుతో సత్తా చాటారు. బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు, అభిషేక్ శర్మ 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డి 46వ ర్యాంకు, శ్రవణ్ కుమార్ రెడ్డి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్ 68వ ర్యాంకు, ఎన్. చేతనరెడ్డి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డి 119వ ర్యాంకు సాధించారు.జాతీయస్థాయిలో టాప్ 10 ర్యాంకర్ల జాబితాను కూడా యూపీఎస్సీ ప్రకటించింది. వారిలో శక్తి దుబే, హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా, ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝా, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠి ఉన్నారు.

# జమ్ముకశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్ర దాడి

(మొదటి పేజి తరువాయి)

జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో ఉగ్రవాదులు మరోసారి పంజా విసిరారు. పర్యాటకులపై జరిగిన కాల్పుల ఘటనలో ఒకరు మృతి చెందగా, ఆరుగురు గాయపడినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఈ సంఘటనతో పహల్గాంలో ఒక్కసారిగా భయాందోళనలు నెలకొన్నాయి.వివరాల్లోకి వెళితే, పహల్గాంలోని బైసరన్ వ్యాలీ ఎగువ ప్రాంతంలోని ఒక పర్యాటక రిసార్టు వద్ద ఈ దాడి జరిగింది. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాల ద్వారా మాత్రమే చేరుకునే వీలుంటుంది. ఇలాంటి ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. సైనిక తరహా దుస్తుల్లో వచ్చిన దుండగులు ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని పక్కా ప్రణాళికతోనే ఈ దాడికి పాల్పడి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు.

ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే భద్రతా బలగాలు, వైద్య బృందాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాయపడిన పర్యాటకులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, దాడికి పాల్పడిన ఉగ్రవాదుల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టాయి.

**ఉగ్రవాదులను వదిలే ప్రసక్తి లేదు**

**హోంమంత్రి అమిత్ షాకు మోడీ ఫోన్**

కాశ్మీర్ దాడి ఉగ్రవాదులను వదిలే ప్రసక్తి లేదు
హోంమంత్రి అమిత్ షాకు మోడీ ఫోన్



**ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని, అమిత్ షా**

న్యూఢిల్లీ,ఏప్రిల్22(ఆర్ఎన్ఎ): జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్ర దాడిని ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. సౌదీ పర్యటనలో ఉన్న ఆయన.. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడారు. దాడి ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని సూచించిన ప్రధాని.. తక్షణమే ఘటనాస్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షించాలని చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు దుశ్చర్యకు పాల్పడ్డారు. అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు వచ్చిన టూరిస్టులపై కాల్పులకు తెగబడ్డారు. ఈ కాల్పుల్లో ఇప్పటి వరకు భారీగా ప్రాణ నష్టం వాటిల్లింది. అలాగే, అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటనపై సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ఆరా తీశారు. దాడి గురించిన వివరాలను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నుంచి అడిగి తెలుసుకున్నారు. సంఘటన స్థలాన్ని సందర్శించాల్సిందిగా అమిత్ షాకు ప్రధాని మోడీ ఆదేశించారు. ఘటనపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇక, ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోడీ.. బైసరన్ లోయలోకి వెళ్లిన పర్యాటకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులు తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని తెలిపారు. ఈ దాడికి పాల్పడిన వారిని ఎవరినీ కూడా వదిలి పెట్టమని హెచ్చరించారు. నిందితులను న్యాయస్థానం ముందు నిలబెడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ దాడుల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాన మంత్రి సంతాపాన్ని వ్యక్తం చేశారు. బాధితులకు సాధ్యమైనంత త్వరగా సహాయం అందిస్తామని ప్రధాని మోడీ చెప్పుకొచ్చారు. జమ్ము కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడి తర్వాత కేంద్రమంత్రి అమిత్ షా తన ఇంట్లో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ మీటింగ్ లో వర్చువల్ గా జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో పాటు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, పోలీసులు, పారామిలిటరీ భద్రతా సంస్థ, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సీనియర్ అధికారులు హాజరయ్యారు. బైసరన్ లోయలో జరిగిన ఉగ్ర దాడి గురించి కీలక అంశాలపై చర్చించారు. పర్యటకులపై దాడి తీవ్రంగా బాధించింది. ఇందులో పాల్గొన్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నేరస్థులపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటాం. ఘటన గురించి ప్రధాని మోదీకి వివరించాను. సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించాను. అత్యవసర భద్రతా సమీక్ష కోసం శ్రీనగర్ వెళు_న్నానని కేంద్ర హోంశాఖ మత్రి అమిత్ షా ట్వీట్ చేశారు. పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడిని జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఖండించారు. దీనిని హేయమైన చర్యగా పేర్కొన్నారు. దాడికి పాల్పడినవారు మానవ మృగాలని, ఘటనను ఖండించేందుకు మాటలు రావడం లేదంటూ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

# బాలికలు భళా

(మొదటి పేజి తరువాయి)

మంగళవారం నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంటర్మీడియేట్ ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరీక్షల విభాగం అధికారులు పాల్గొన్నారు.

**ఫస్టియర్, సెకండియర్‌లో 65.81 శాతం ఉత్తీర్ణత**

ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు 4,88,430 మంది విద్యార్థులు రాయగా, 3,22,191 మంది ఉత్తీర్థత సాధించారు. ఫస్టియర్‌లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అలాగే ద్వితీయ సంవత్సరంలో 5,08,582 మంది పరీక్షలు రాయగా, 3,33,908 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్‌లో 64.8 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ప్రథమ సంవత్సరం ఫలితాలలో జనరల్‌లో 1,89,638 మంది విద్యార్థులు ఎ గ్రేడ్ సాధించగా, 68,011 మంది బి గ్రేడ్, 27,069 సి గ్రేడ్, 9,134 మంది డి గ్రేడ్ సాధించారు. ఒకేషనల్‌లో 18,195 మంది మంది విద్యార్థులు ఎ గ్రేడ్, 9,585 మంది బి గ్రేడ్, 540 మంది సి గ్రేడ్, 19 మంది డి గ్రేడ్ సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం రెగ్యులర్‌లో 1,93,285 మంది విద్యార్థులు ఎ గ్రేడ్ సాధించగా,25 మంది ప్రైవేట్ విద్యార్థులు ఎ గ్రేడ్ సాధించారు.

పెరిగిన ఉత్తీర్ణత

ఇంటర్మీడియేట్ ఫలితాలలో గత రెండేళ్లతో పోల్చితే ఏడాది ఉత్తీర్ణత శాతం పెరిగింది. 2023లో ప్రథమ సంవత్సరంలో 51.49 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, 2024లో 50.57 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఈ ఏడాది గత రెండేళ్ల కంటే అధికంగా 57.68 శాతానికి ఉత్తీర్ణత పెరిగింది.అలాగే ద్వితీయ సంవత్సరంలో 2023లో 66.81 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, 2024లో 63.86 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. సెకండియర్‌లో కూడా ఈ ఏడాది గత రెండేళ్ల కంటే అధికంగా 70.26 శాతానికి ఉత్తీర్ణత పెరిగింది.

**బాలికలదే పైచేయి**

ఇంటర్ ఫలితాలలో బాలికలే పైచేయి సాధించారు. ప్రథమ సంవత్సర ఫలితాలలో రాష్ట్ర సగటు 65.96 శాతం నమోదుకాగా, బాలికల ఉత్తీర్ణత 73.83 శాతం నమోదైంది. అలాగే ద్వితీయ సంవత్సర ఫలితాలలో రాష్ట్ర సగటు 65.65 శాతం నమోదుకాగా, బాలికల ఉత్తీర్ణత 74.21 శాతం నమోదైంది. ప్రథమ సంవత్సరం జనరల్‌లో 2,23,407 మంది బాలికలు పరీక్షలకు హాజరుకాగా, 1,64,876 ఉత్తీర్ణులయ్యారు. ఒకేషనల్‌లో 24,860 మంది బాలికలు హాజరు కాగా, 18418 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం జనరల్‌లో 2,15,895 మంది బాలురు పరీక్షలకు హాజరు కాగా, 1,28,976 మంది ఉత్తీర్ణులయ్యారు.

**ఫస్టియర్‌లో మేడ్చల్, సెకండియర్‌లో ములుగు జిల్లాలు టాప్**

రాష్ట్ర ఇంటర్ ఫలితాల్లో మేడ్చల్, ములుగు జిల్లాల విద్యార్థులు సత్తాచాటారు. ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో నిలవగా, 76.36 శాతం ఉత్తీర్ణతతో రంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానంలో, 70.52 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లా తృతీయ స్థానంలో నిలిచాయి. మహబూబాబాద్ జిల్లాలో అత్యల్పంగా 48.43 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. అదేవిధంగా సెకండియర్ ఫలితాల్లో 81.06 శాతం ఉత్తీర్ణతతో ములుగు జిల్లాకు ప్రథమ స్థానం, 80.24 శాతం ఉత్తీర్ణతతో కొమురం భీం జిల్లాకు ద్వితీయ స్థానం, 77.91 శాతం ఉత్తీర్ణతతో మేడ్చల్ జిల్లా తృతీయ స్థానంలో నిలిచింది. కామారెడ్డి జిల్లాలో అత్యల్పంగా 56.38 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

**ఎంపిసిలో అత్యధిక ఉత్తీర్ణత నమోదు**

ఇంటర్మీయేట్ ఫలితాలలో గ్రూపుల వారీ గా ఎంపిసి ఫస్టియర్‌లో 76.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బైపిసిలో 67.88 శాతం, సిఇసిలో 45.56 శాతం, ఎంఇసి లో 65.53 శాతం, హెచ్ఇసిలో 34.51 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. అదేవిధంగా సెకండియర్ ఎంపిసిలో 72.23 శాతం, బైపిసిలో 71.93 శాతం, సిఇసిలో 46.92 శాతం, ఎంఇసిలో 56.96 శాతం, హెచ్ఇసిలో 46.26 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు.

**మే 22 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ**

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 22వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ప్రకటించారు. ఈ పరీక్షలకు సంబంధించిన ఫీజును బుధవారం (ఏప్రిల్ 23) నుంచి ఈనెల 30వ తేదీలోపు చెల్లించాలని పేర్కొన్నారు. అలాగే రీ వ్యాల్యుయేషన్, రీ వెరిఫికేషన్ కోసం ఈ నెల 30వ తేదీలోగా ఫీజు చెల్లించాలని అన్నారు. రీ కౌంటింగ్‌కు ఒక్కో పేపర్‌కు రూ.100, స్కాన్ చేసిన జవాబు పత్రాలు, రీ వెరిఫికేషన్ కోసం ఒక్కో పేపర్‌కు రూ.600 చెల్లించాలని పేర్కొన్నారు.

**సందేశాలు నివృత్తికి ఈ నెంబరుకు కాల్ చేయండి**

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఎలాంటి సందేశాలు ఉన్నా %helpdesk- ie@telangana.gov.in%కి ఈమెయిల్ చేస్తే సందేహాలు నివృత్తి అవుతాయి. లేకపోతే 9240205555 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

# మహేశ్ బాబుకు ఇడి నోటీసులు

హైదరాబాద్ఏప్రిల్22**ప్రజావినికిడి,**

టాలీవుడ్ సినీ హీరో మహేష్ బాబుకు ఇడి నోటీసులు ఇచ్చింది. సురానా గ్రూప్ , సాయి సూర్య డెవలపర్‌ల వ్యవహారంలో అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈనెల 27న విచారణకు హజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. ఇటీవలే సాయి సూర్య, సురానా గ్రూప్‌లలో ఇడీ అధికారులు సోదాలు చేసిన విషయం విదితమే. యాడ్స్‌లో నటించినందుకు 3.4 కోట్లు తీసుకున్నట్లు ఇడి గుర్తించింది. ప్రమోషన్స్ కింద రెండు కంపెనీల నుండి నగదు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మొత్తం రూ. 5.9 కోట్లు తీసుకున్నారని రూ. 3.4 కోట్ల నగదు, రూ. 2.5 ఆర్‌టిజిఎస్ ద్వారా తీసుకున్నట్లు ఇడి అధికారులు గుర్తించారు. కాగా ఈనెల 16న హైదరాబాదులో సురానా గ్రూప్, సాయి సూర్య డెవలపర్లలో ఇడి అధికారులు సోదాలు చేసిన విషయం విదితమే. సురానా గ్రూప్, సాయి సూర్య డెవలపర్లలో ఇడి అధికారులు చేసిన సోదాల్లో భాగంగా సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని సురానా ఇండస్ట్రీస్ ఎండి నరేంద్ర సురానా ఇంట్లో భారీగా నగదు పట్టుబడింది. సురానా ఇండస్ట్రీస్ అనుబంధ కంపెనీ, సాయి సూర్య డెవలపర్స్ సంస్థ ఎండి సతీశ్ చంద్రగుప్త ఇంట్లో కూడా భారీగా నగదును సీజ్ చేశారు.

సాయి సూర్య, సురానా కార్యాలయాల్లో పలు డాక్యుమెంట్స్ కూడా స్వాధీనం చేసుకున్నారు. కొన్ని రోజుల క్రితమే సాయి సూర్య డెవలపర్స్‌కు చెందిన సతీశ్‌ను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసిన విషయం విదితమే. వట్టి నాగులపల్లిలో వెంచర్ పేరుతో డబ్బులు వసూలు చేసి సతీశ్ మోసం చేశారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సైబరాబాద్ పోలీస్ కేసు ఆధారంగా సాయి సూర్య డెవలపర్స్‌పై ఇడి విచారణ చేపట్టింది. సురానా సంస్థ పలు షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి అక్రమ లావాదేవీలకు పాల్పడినట్లు ఇడి అధికారులు గుర్తించారు. సునారా గ్రూప్ మూడు బ్యాంకులకు రూ. 3,986 కోట్లు ఎగ్గొట్టింది.

# సౌదీ పర్యటనకు భారత ప్రధాని మోడీ

## జెట్ ఫైటర్లతో స్వాగతించిన సౌదీ

(మొదటి పేజి తరువాయి)

దీనికి సంబంధించిన వీడియోను విదేశాంగశాఖ షేర్ చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా అడుగులు పడతాయని ఈ ఆత్మీయ స్వాగతం చాటుతోంది. ప్రధాని రెండు రోజుల పర్యటనలో భాగంగా ఈ రోజు సౌదీ వెళ్లారు. ఇంధనం, వాణిజ్యం, రక్షణ వంటి పలు కీలక రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవడం లక్ష్యంగా ఈ పర్యటన సాగనుంది. మోదీ, సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్‌ల నడుమ ఇటీ–వల జరిగిన చర్చల తర్వాత ఇరుపక్షాల మధ్య పలు ఒప్పందాలు కుదిరాయి. భారత్, సౌదీ అరేబియాల మధ్య ఇప్పటికే బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. సౌదీ అరేబియా యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ జెడ్డాలో ల్యాండ్ అయ్యారు. దీనిపై ప్రధాని ఎక్స్ వేదికగా స్పందించారు. 'ఈ పర్యటన రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఈ రోజు, రేపు పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నానుని చెప్పారు. మోదీ ఆ దేశానికి వెళ్లడం ఇది మూడోసారి కావడం విశేషం. ఇటీవల సౌదీతో మనబంధం బలోపేతం కావడంతో మోడీకి ఆదరణ పెరుగుతోంది.

# ముగిసిన సిఎం రేవంత్ రెడ్డి పర్యటన

## నేడు హైదరాబాద్‌కు తిరిగి రాక

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు వచ్చాయి. ఇప్పటివరకు మొత్తం రూ.12,062 కోట్ల విలువైన పెట్టుబడులు, దాదాపు 30,500 ఉద్యోగాలు ఈ పర్యటన ద్వారా సాధ్యమయ్యాయి. మారుబెని కంపెనీ : హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ–లో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు మారుబెని కంపెనీతో ఒప్పందం కుదిరింది. ప్రారంభ పెట్టుబడి: ...1,000 కోట్లు, మొత్తం అంచనా పెట్టు–బడి: ...5,000 కోట్లు–ఉద్యోగాలు: 30,000. హైదరాబాద్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఒప్పందం. పెట్టు–బడి: ...10,500 కోట్లు. తోషిబా ట్రాన్స్ మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా : రుద్రారంలో విద్యుత్ పరికరాల తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఒప్పందం. పెట్టు–బడి: ...562 కోట్లు–జపాన్‌లో 500 ఉద్యోగ నియామకాలకు టామ్‌కామ్, టెర్న్, రాజ్ గ్రూప్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది.జపాన్ పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. హైదరాబాద్ చేరుకున్న తర్వాత, నేరుగా సంగారెడ్డికి వెళ్లనున్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి కుమార్తె ఎంగేజ్‌మెంట్ కార్యక్రమంలో సీఎం హాజరుకానున్నారు.

# ముక్కు నేలకు రాసి సిఎం రేవంత్ రాజీనామా చేయాలి



హైదరాబాద్ఏప్రిల్22**ప్రజావినికిడి,**

రాష్ట్ర ముఖ్యమంత్రిగా, హెూం మంత్రి, కొడంగల్ ఎంఎల్ఏగా లగచర్లలో పోలీసులు చేసిన దౌర్జన్యానికి బాధ్యత తీసుకొని రేవంత్‌రెడ్డి ముక్కు నేలకి రాసి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. దళిత గిరిజనులపై జరిగిన అరాచకాలు, లైంగిక వేధింపులకు బాధ్యత వహించి సిఎం రాజీనామా చేసి క్షమాపణ కోరేవారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి ఏమాత్రం సిగ్గు లేనందునే ఇంకా సిఎంగా కొనసాగుతున్నారని మండిపడ్డారు. అధికారం మదంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి చెంప మీద కొట్టినట్టుగా జాతీయ మానవ హక్కుల కమీషన్(ఎన్‌హెచ్ఆర్సి) రిపోర్ట్ ఇచ్చిందని అన్నారు. లగచర్ల ఆడబిడ్డలను లైంగికంగా హింసించిన పోలీసులను సర్వీస్ నుంచి డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్లలో మళ్లీ బిఆర్ఎస్సే అధికారంలోకి వస్తుందని, రేవంత్ రెడ్డికి ప్రైవేటు సైన్యంలాగా ఓవరాక్షన్ చేస్తున్న పోలీసు అధికారులను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.రిటైర్డ్ అయి ఏ మూలలో దాక్కున్నా పట్టుకొచ్చి హిసాబ్ కితాబ్ బరాబర్ చేస్తామని అన్నారు. నందీనగర్‌లో నివాసంలో మంగళవారం లగచర్ల బాధితులు కెటిఆర్‌ను కలిసి బిఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం రూ.లక్ష విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడుతూ, లగచర్ల రైతులను పోలీసులు చిత్రహింసలు పెట్టి, దారుణంగా కొట్టారని ఎన్‌హెచ్ఆర్సి రిపోర్ట్‌లో చెప్పారని అన్నారు. ఒక మనిషిని ఎన్ని రకాలుగా శారీరకంగా చిత్రవధ చేసే అవకాశం ఉంటుందో అన్ని రకాలుగా లగచర్ల గిరిజనులను పోలీసులు హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు. హీర్యానాయక్‌కు ఛాతిల గుండెనొప్పి వస్తే బేడీలు వేసి ఆసుపత్రికి తీసుకుపోయారని పేర్కొన్నారు. ప్రభుత్వ దమనకాండకు బలైన లగచర్ల రైతులు తెలంగాణ భవన్‌కు వస్తే న్యాయం దక్కేలా చూస్తామని వాళ్లకు తమ పార్టీ తరపున మాటిచ్చామని, లగచర్ల బాధితులను ఢిల్లీ దాకా తీసుకుపోయి మానవ హక్కుల కమిషన్, జాతీయ ఎస్సి, ఎస్టి కమిషన్, జాతీయ మహిళా కమిషన్‌ను తమ పార్టీ నేతలు కలిశారని గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన దుర్మార్గమైన పనిని బిఆర్ఎస్ దేశం దృష్టికి తీసుకుపోయిందని చెప్పారు. దేశంలో ఇంకా న్యాయం, ధర్మం బతికే ఉన్నాయని, మానవత్వం కూడా మిగిలే ఉన్నదని ఎన్.హెచ్.ఆర్.సి రిపోర్ట్‌తో స్పష్టం అయిందని తెలిపారు. హెచ్.సి.యూ భూముల విషయంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారాన్ని అడ్డం పెట్టుకుని బడా ఆర్థిక మోసానికి పాల్పడిందని ఇటీవల సుప్రీం కోర్టు నియమించిన సెంట్రల్ ఎంపవర్ కమిటీ నివేదిక ఇచ్చిందని అన్నారు. ఎన్‌హెచ్ఆర్సి కూడా అధికారం మదంతో విర్రవీగుతున్న రేవంత్ రెడ్డి చెంప మీద కొట్టినట్టుగా రిపోర్ట్ ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వానికి బుద్ధి వచ్చేదాకా కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ఇంత కష్టంలో కూడా తమ గురించి ఆలోచించి బిఆర్ఎస్ రజతోత్సవ సభకు విరాళం ఇచ్చిన లగచర్ల ఆడబిడ్డలకు కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణలో ఠారెత్తిస్తున్న ఎండలు

## 45 డిగ్రీలకు చేరుతుందని హెచ్చరిక



హైదరాబాద్ఏప్రిల్22**ప్రజావినికిడి,**

తెలంగాణలో ఎండలు ముదురుతున్నాయి. వరుసగా ఎండల తీవ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలు ఠారెత్తిస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లను జారీ చేసింది. ఈ నెల 23న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రెడ్ అలర్ట్, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ జారీ చేసింది. ఈ నెల 24, 25 తేదీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు, ఉమ్మడి నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇవాళ, రేపు, ఎల్లుండి వడగాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు వృద్ధులు, పిల్లలు బయటకు రావొద్దని సూచించింది. రేపటు÷–నంచి 3 రోజుల పాటు– 45 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

# భూభారతి రైతులకు శ్రీరామరక్ష..

## ప్రజల సూచనలతో అవసరమైతే భూభారతిలో మార్పులు..

### రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** వలిగొండ రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించి ప్రజల నుంచి వచ్చే సూచనలు సలహాలను పరిగణనలోకి తీసుకొని అవసరమైతే మార్పులు చేస్తామని, ఈ చట్టాన్ని భూయజమానులకు మరింత చేరువ చేస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.ప్రజల మీద ఈ చట్టాన్నిబలవంతంగా రుద్దబోమని వారి సూచనల మేరకు ఆమోదయోగ్యంగా తీర్చిదిద్దుతామని అందుకే ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూ భారతి-2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ఈ చట్టం చేసేముందు రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామన్నారు.ఆ కమిటీ సూచనలను పరిగణన లోకి తీసుకొని రైతులుకు శ్రీరామరక్షలా నిలిచే భూభారతి -2025 చట్టాన్ని రూపొందించామని తెలిపారు.గతంలో నాలుగు గోడల మధ్య స్వార్థపూరితంగా తయారుచేసిన ధరణి చట్టానికి మూడేళ్లు గడిచినా నియమనిబంధనలు రూపొందించలేదు. నాడు దొరవారి నోటి నుంచి వచ్చే



మాటలే నియమాలు, నిబంధనలుగా చలామణి అయ్యాయి. ఫలితంగా ప్రజలకు కష్టాలు తప్పలేదు.
రాష్ట్రవ్యాప్తంగా నాలుగు మండలాల్లో తొలివిడత ప్రయోగాత్మకంగా అమలు చేసి అన్ని వివరాలు,దరఖాస్తులు సేకరిస్తాం.జూన్ 2 నాటికి వీలైనన్ని సమస్యలు పరిష్కరించి,అర్హులైన వారికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను పట్టాలుగా అందజేస్తాంభూయజమానులకు న్యాయం జరిగేలా తహశీల్దార్ మొదలు కొని సిసిఎల్ఏ వరకు ఐదంచెల వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నాం.సిసిఎల్ఏ వద్ద కూడా న్యాయం జరగలేదని భావిస్తే ట్రిబ్యునల్‌ను ఆశ్రయించవచ్చు. ఈమేరకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైనన్ని ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తాం.అంతేకాకుండా మీ ఫిర్యాదులను అవసరమైతే ఇంటినుంచి అధికారులకు పంపేలా పోర్టల్‌లో



అవకాశం ఉంది.ఫిర్యాదులపై రెవెన్యూ శాఖ కార్యదర్శికి,మంత్రిగా నాకు కనిపించేలా పోర్టల్‌ను రూపొందించాం.
రాష్ట్రంలో వచ్చేనెల 10వ తేదీకల్లా రెవెన్యూ , గ్రామపరిపాలనాధికారులు మీకు పూర్తిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నాం. తప్పుచేసే అధికారులపై చర్యలకు వెనుకాడబోం.గతంలో రైతు బంధు కోసం గులాబీ రంగు కార్యకర్తలకు భూమి లేకపోయినా పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చారు.సక్రమంకాని అటువంటి అక్రమాలపై చర్యలు తప్పవు. రైతులకు మరిన్ని సేవలు అందేలా రెవెన్యూ వ్యవస్థ పనిచేయాలని ఏ పార్టీ కార్యకర్త అనే పక్షపాతం లేకుండా ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు చట్టం ఒక చుట్టంలా ఉపయోగపడేలా చూడాలని మంత్రి పొంగులేటి కోరారు.

# వేసవి సెలవుల్లో పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి

## ఈత సరదా విషాదంగా మారకూడదు.





హైదరాబాద్,ఏప్రిల్22**ప్రజావినికిడి,**
ఈ వేసవి కాలంలో పాఠశాల కు కళాశాల లకు సెలవులు కావడంతో పిల్లలు ఇంటి కే పరిమితవవుతారు పిల్లలు అందరు కలిసి సరదాగా ఆడుకోవటానికి బయటకు వెళ్తారు కాని తల్లి తండ్రులు పిల్లల పట్ల జ్రాగత్త వహించాలి
తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువులు,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలి.
వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి చెరువులు ,కాలువల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఈ క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన అందరూ ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదంగా మారకూడ దు
ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు.

ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఈ విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు.

# ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం.

## రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలి. -ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హైదరాబాద్,ఏప్రిల్22**ప్రజావినికిడి,** ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం.రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో భూభారతి పై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి విచ్చేసి మాట్లాడుతూభూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి – 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురావడం జరిగిందని అన్నారు అదన కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు.
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించుకుంటున్నామని తెలిపారు. ఆర్ఓఆర్, 1బీ, ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన



సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలి ఆన్ లైన్ లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్లైన్



మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కోరారు వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. రైతులతో పాటు అధికారులకు ఒరియేంటేషన్ క్లాసులు నిర్వహించాలని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి, రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని ఆ దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సదానందం ఎంపీడీవో అనిల్ రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# కాశ్మీర్ ఉగ్రదాడిలో హైదరాబాద్ వాసి మృతి

హైదరాబాద్,ఏప్రిల్22**ప్రజావినికిడి,**
కాశ్మీర్ ఉగ్రదాడిలో హైదరాబాద్ వాసి మృతి చెందాడు. హైదరాబాద్‌కు చెందిన మనీష్ రంజన్.. తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి హాలిడే ట్రిప్ కోసం జమ్ముకాశ్మీర్ కు వెళ్లారు. ఈ క్రమంలో ఇవాళ సాయంత్రం జరిగిన ఉగ్రవాదుల కాల్పుల్లో మనీష్ చనిపోయాడు. భార్య, ఇద్దరు పిల్లల ముందే మనీష్ ను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఆయన కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. హైదరాబాద్‌లో మనీష్ రంజన్ ఐబీ సెక్షన్ ఆఫీసర్‌గా పని చేస్తున్నట్లు తెలుస్తోంది.కాగా, అనంతనాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు మొత్తం 27 మంది పర్యాటకులు మృతి చెందారు. ఈ దాడిపై ఇప్పటికే ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా స్పందించారు.



# చిత్ర పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహం

## గద్దర్ అవార్డుల ఏర్పాటు అందుకే: భట్టి



హైదరాబాద్,ఏప్రిల్22**ప్రజావినికిడి,** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలుగు చిత్రాలను మాత్రమే కాదు.. ఉర్దూ చిత్రాలను కూడా ప్రోత్సహిస్తామని తెలిపారు. గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డులపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ గుండె చప్పుడును తన పాటల ద్వారా విశ్వవ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్. చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ గద్దర్ బాణి, పాటలను అనుకరిస్తారు. గద్దర్ తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. ఆయన పేరు మీద అవార్డులు ప్రదానం చేయడం హర్షణీయం. హైదరాబాద్‌లో జరిగే చలన చిత్ర అవార్డులు ఘనంగా నిర్వహించాలి. అందుకు కావాల్సిన సహాయ సహకారాలను ప్రభుత్వం నుంచి అందిస్తామని అన్నారు. జూన్ 14న గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు. హెచ్ఐసీసీ వేదిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఇస్తున్న ఈ పురస్కారాల ఎంపిక కోసం 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పా-టైంది. జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు. అన్ని విభాగాల్లో 1248 నామినేషన్లు రాగా వ్యక్తిగత కేటగిరీలో 1172, ఫీచర్ ఫిల్మ్, చిల్డ్రన్ ఫిల్మ్స్, డాక్యుమెంటరీ, ఫిల్మ్ క్రిటిక్స్, పుస్తకాలు తదితర కేటగిరిల్లో 76 దరఖాస్తులు అందినట్టు ఇటీవల వెల్లడించారు. అవార్డుల కోసం దరఖాస్తు చేసిన నామినేషన్లను ప్రస్తుతం జ్యూరీ సభ్యులు పరిశీలిస్తున్నారు.

# నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

## మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ

## భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు



హైదరాబాద్,ఏప్రిల్22**ప్రజావినికిడి,** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు. న్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్ల సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది..
పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది..

---------------

# మాజీ ఎమ్మెల్యే రమేశ్‌పై ఫిర్యాదు

## పౌరసత్వం లేకున్నా పోటీపై చర్య తీసుకోండి : ఆది

హైదరాబాద్,ఏప్రిల్22**ప్రజావినికిడి,** వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. భారత పౌరసత్వం లేకున్నా తప్పుడు పత్రాలతో ఎన్నికల్లో పోటీ- చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చెన్నమనేనిపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. ఇప్పటికే చెన్నమనేనిపై సీడీఐ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు వివరాలు అందించడానికి బుధవారం తమ కార్యాలయానికి రావాలని ఆది శ్రీనివాస్‌ను పిలిచారు. తన పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ హైకోర్టులో సవాల్ చేయగా... ఆయన పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి కొట్టివేసిన విషయం తెలిసిందే. అంతేకాదు.. కోర్టు ఆదేశంతో పౌరసత్వంపై ఫిర్యాదు చేసిన ఆది శ్రీనివాస్‌కు రూ.25 లక్షలు, లీగల్ సర్వీసెస్ అథారిటీకి రూ.5 లక్షలను చెల్లించాలని ఆదేశించింది. దీంతో సోమవారం ఆ నగదును చెన్నమనేని డీడీ రూపంలో అందజేశారు.

----------

# కమలాపురం కేసు కొట్టివేత కు పాడి పిటిషన్

## తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

హైదరాబాద్,ఏప్రిల్22**ప్రజావినికిడి,** కరీంనగర్ జిల్లా కమలాపురం పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. గతేడాది నవంబర్ 1న ఎన్నికల ప్రచారసభ నిర్వహించిన కౌశిక్‌రెడ్డి.. ఓటర్లు తనకు ఓటు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని వ్యాఖ్యానించారు. దీనిపై ఎన్నికల నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కమలాపురం పోలీసులు కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు నిర్వహించి అభియోగపత్రం దాఖలు చేశారు. రాజకీయ కక్షల కారణంగానే కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఆత్మహత్య పేరుతో ఎన్నికల ప్రచారసభలో ఓటర్లను బెదిరించారని ప్రభుత్వ తరఫు న్యాయవాది అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకే నోడల్ అధికారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. సాక్షులుగా ఓటర్ల వాంగ్మూలాన్ని ఎందుకు నమోదు చేయలేదని ప్రభుత్వ న్యాయవాదిని కోర్టు ప్రశ్నించింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.

---------------

# అంచనాలు పెంచి దోచేస్తున్నారు

## విశాఖలో అప్పనంగా భూములు కట్టబెట్టారు -పిఏసి సమావేశంలో ప్రభుత్వంపైజగన్ ఫైర్



అమరావతిఏప్రిల్22**ప్రజావినికిడి,**: ప్రతిపనిలోనూ అంచనాలను పెంచి దోచేస్తున్నారని, కూటి ప్రభుత్వంపై వైకాపా అధినేత జగన్ మండిపడ్డారు. ఈ మేరకు పార్టీ పొలిటికల్ అఫర్స్ కమిటీ ,పీఏసీ సమావేశంలో ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రోమన్ రాజుల కాలంలో గ్లాడియేటర్లను పెట్టి.. గ్యాలరీల్లో
ప్రజలను పెట్టి, మనుషులను చంపుకునే పోటీలు పెట్టేవారు. వినోదం కింద రోజుకో దుర్మార్గమైన ఆటలు పెట్టి.. ప్రజలను అందులో మునిగేలా చేసేవారు. దీనివల్ల ప్రజలు తమ కష్టాలను, బాధలను వదిలేస్తారని అభిప్రాయం.. ఇప్పుడు మన పరిస్థితి అలానే ఉంది.. విశాఖలో 3వేల కోట్ల భూమిని ఊరుపేరులేని కంపెనీకి రూపాయికే కట్టబెట్టారు. లులూ గ్రూపునకు 1500-2000 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారు. రాజధానిలో నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచేస్తున్నారు. అప్పటి రేట్లతో పోలిస్తే సిమెంటు, స్టీల్ రేట్లు పెరిగాయి. 36 వేల కోట్ల పనులను ఇప్పుడు 77 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తీసేశారు.. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకు వచ్చారు. ఇంత దోపిడీని గతంలో ఎప్పుడూ చూడలేదని వైఎస్ జగన్ అన్నారు. గతంలో మనం చేసినట్టుగా ఎందుకు బటన్‌లు నొక్కడంలేదని అడిగాను. బటన్‌లు నొక్కితే చంద్రబాబు లాంటివారికి ఏమీ రాదు. ప్రజల ఖాతాలకే నేరుగా వెళ్తోంది. అందుకనే చంద్రబాబు బటన్‌లు నొక్కడంలేదు అంటూ ఎద్దేవా చేశార.. రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు తగ్గిపోతున్నాయి.. దేశ వ్యాప్తంగా ఆదాయాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ పెద్దల జేబుల్లోకి ఆదాయాలు పెరుగుతున్నాయి. ఏదైనా ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన సమస్య బయటకు వచ్చిందంటే, వెంటనే చంద్రబాబునాయుడు డైవర్ట్ చేస్తున్నాడు. ఏమీలేకపోతే.. జగన్ మీద ఎవరో ఒకర్ని తీసుకు వచ్చి మాట్లాడిస్తున్నాడు. లేకపోతే ఎవరో ఒకర్ని అరెస్టు చేస్తున్నాడు. ప్రజల నోటిలోకి నాలుగేళ్లు ఇప్పుడు ఎందుకు పోవడంలేదు. గత ప్రభుత్వ పథకాలన్నీ ఎందుకు రద్దుచేశారని ప్రశ్నించారు..
సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ఆరోగ్యశ్రీ పూర్తిగా ఎత్తివేశారు. 3500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారు.. ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వడంలేదు. ప్రతి క్వార్టర్‌కు 700 కోట్లు- ఇవ్వాలి. ఫీజు రియింబర్స్‌మెంట్, వసతీ దీవెన కింద 3900 కోట్లు- బకాయి గత ఏడాది పెట్టారు. ఇప్పుడు ఈ ఏడాది ప్రారంభమైంది. మళ్లీ ఈ ఏడాది ఫీజు రియింబర్స్‌మెంట్ కలుపుకుంటే 7 వేల కోట్లకు గాను 700 కోట్లు- ఇచ్చాడు. ఏ రైతుకు గిట్టు-బాటు- ధరలేదు. పెట్టు-బడి సహాయం లేదు. ఉచిత పంటల బీమా లేదు.. వ్యవస్థల్లో పారదర్శకత లేదు. పెన్షన్లు నాలుగు లక్షలు తగ్గించాడు. కొత్తగా ఒక్క పెన్షన్ ఇచ్చింది లేదు. ఎక్కడ చూసినా రెడ్‌బుక్ పాలనే కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆఈ గణనీయమైన పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. వైసీపీ యుద్ధ వాతావరణంలోనే పుట్టిన పార్టీ.. అంతేకాదు పార్టీ పుట్టిన తర్వాత పదేళ్లపాటు మనం యుద్ధ వాతావరణంలోనే ఉన్నామని గుర్తుచేశారు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. పీఏసీ సమావేశంలో నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పొలిటికల్ అడ్వైజరీ కమిటీ- పార్టీలో అత్యున్నతమైనది. ఇందులో తీసుకునే నిర్ణయాలు పార్టీ దశ, దిశను నిర్ణయిస్తాయి. ప్రతి అంశం మీద పార్టీకి దిశా నిర్దేశర చేస్తుంది. వివిధ అంశాల మీద సమగ్రంగా చర్చిస్తూ, పార్టీకి సూచనలు చేస్తుంది. పార్టీ ఏం చేయాలన్న దానిపైన కూడా తగిన ఆలోచనలు చేస్తుంది.. సలహాలు ఇస్తుందన్నారు.. ఇప్పుడు పార్టీని పునర్ నిర్మించే కార్యక్రమంలో భాగంగా వివిధ బాడీలను నిర్మిస్తూ వస్తున్నాం. జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు- నియోజకవర్గాలకు అబ్జర్వర్లు, పీఏసీ ఏర్పాటు- ఇలా అన్నిరకాలుగా పార్టీ నిర్మాణం అవుతోంది.. గ్రామస్థాయికి కూడా పార్టీ వెళ్లాలి.. బూత్ లెవల్ కమిటీలు కూడా ఏర్పాటుచేసుకోవాలి.. వచ్చే ఆరు నెలల్లో మొత్తం నిర్మాణం పూర్తికావాలని ఆదేశించారు. ప్రజల తరఫున మనం పోరాటాలు ఇప్పటికే మొదలుపెట్టాం. పోరాటాలు ముమ్మరం చేస్తాం అన్నారు వైఎస్ జగన్.. ప్రజల తరఫున గొంతు విప్పాలి. అందరూ ప్రజల తరఫున మాట్లాడాలన్న ఆయన.. పార్టీ అధికారంలోకి వస్తుంది.. మరింతగా ప్రజలకు సేవలందిస్తుందన్నారు.. పార్టీకి పెద్దగా మీడియా లేదు.. కానీ, టీడీపీకి పత్రికలు, అనేక ఛానళ్లు ఉన్నాయి..
సోషల్ మీడియాలో వారికి ఉన్మాదులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. గ్రామస్థాయిలో కార్యకర్తను తయారుచేయాలి. అన్యాయాలను ఎదిరించడానికి, ప్రజల ముందు పెట్టడానికి ఫోన్ అనే ఒక బ్రహ్మాండమైన సాధనాన్ని వాడుకోవాలని సూచించారు.. కాంగ్రెస్ పార్టీని విభేదించి బయటకు వచ్చినప్పుడు మనపై ఇప్పటి మాదిరిగానే తప్పుడు ప్రచారాలు, దుర్మార్గపు ప్రచారాలు చేశారు. ఇప్పుడు కూడా చంద్రబాబు నాయుడిపై వ్యతిరేకతను మూసేయడానికి ప్రయత్నిస్తున్నారు.. రాష్ట్రాన్ని ఒక భయంలో పెట్టి, పాలన కొనసాగించాలన్న చంద్రబాబు నాయుడి ధోరణిపై కచ్చితంగా ప్రజలు తగిన రీతిలో స్పందిస్తారన్నారు.. చంద్రబాబు పెడుతున్న కేసులకు ఏమవుతుంది..? జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు అన్నారు జగన్.. 16 నెలలు నన్ను జైల్లో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితులు లేకుండా చేశారని గుర్తుచేసుకున్నారు.. ఈ ప్రభుత్వం ఎన్నికేసులు పెడితే, ప్రజలు అంతా స్పందిస్తారని తెలిపారు.. ప్రభుత్వం చేస్తున్న కుట్రలు, పన్నాగాలు తాత్కాలికం.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మన చేసే పోరాటాలు, ప్రజా సమస్యలపట్ల స్పందిస్తున్న తీరును ప్రజలు గుర్తిస్తారు. ఈ మూడు సంవత్సరాలు కూడా ప్రజల్లోకి ఉధృతంగా వెళ్లాలి.. ప్రజల తరఫున గట్టిగా ప్రశ్నించాలి, పోరాటంచేయాలి.. ఎలాంటి రాజీపడొద్దు అంటూ దిశానిర్దేశర చేశారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..

# ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ సుప్రీమ్

## రాష్ట్రపతిని నిర్దేశించే అధికారం సుప్రీంకులేదు -తన వ్యాఖ్యలను సమర్థించుకున్న ఉపరాష్ట్రపతి



న్యూఢిల్లీ,ఏప్రిల్22**ప్రజావినికిడి,**
చట్టాలు చేయడం, సమస్యలు చర్చించడం ద్వారా పార్లమెంట్ మన ప్రజాస్వామ్యంలో అత్యున్నతమైన సంస్థ అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. అన్నింటికీ
పార్లమెంటును మించినది ఏదీ లేదని.. పార్లమెంటే అత్యున్నతమైనదని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను తొక్కిపెట్టడంపైన ఆగ్రహం వ్యక్తం చేసింది. గవర్నర్లు గానీ, రాష్ట్రపతి గానీ శాసనసభ ఆమోదించిన బిల్లులను నిర్దేశ గడువులోపే పరిశీలించి ఆమోదించాలని తీర్పునిచ్చింది. గవర్నర్ రాష్ట్రపతికి బిల్లులని పంపినా.. మూడు నెలలోపే ఆ బిల్లులను క్లియర్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన బిల్లులపై సుప్రీంకోర్టు చేసిన కీలక వ్యాఖ్యలపై ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ స్పందించారు. పార్లమెంటే సుప్రీం అని..రాష్ట్రపతి విధులకు సంబంధించి ఆదేశాలు ఇచ్చే అధికారం న్యాయవ్యవస్థకు లేదని వ్యాఖ్యానించారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా విమర్శలపై మరోసారి ఆయన స్పందించారు. తాను అన్న వ్యాఖ్యలకు కట్టు-బడి ఉన్నట్లు చెప్పుకొచ్చారు. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జగదీప్ ధన్‌కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుపై తాను చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలపై స్పందించారు. రాజ్యాంగ వ్యవస్థ ప్రకారం తాను మాట్లాడిన ప్రతి మాట.. అత్యున్నతమైన జాతి ప్రయోజనాలతో చేసిందే అని అన్నారు. పార్లమెంటే అత్యున్నతమైనది.. న్యాయవస్థ 'సూపర్ పార్లమెంట్' పాత్రను పోషించలేదు, కార్యనిర్వాహక వర్గంలోకి ప్రవేశించలేదు అని అన్నారు. ఈ మేరకు దేశ సర్వోన్నత న్యాయస్థానంపై ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు కంటే పార్లమెంటే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ పరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్ అని పేర్కొన్నారు. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైంది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు. పార్లమెంటే అన్నింటికీ సుప్రీం అని తేల్చి చెప్పారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని గుర్తుచేశారు. ఇటీవల బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వివాదంగా మారింది. నిర్ణీత గడువులోగా రాష్ట్రపతి సమ్మతి తెలపాలని తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా వక్ఫ్ చట్టం తదుపరి విచారణ వరకు వాయిదా వేసింది. ఈ నిర్ణయాలే అధికార పెద్దలకు కోపం పుట్టించింది. ఉప రాష్ట్రపతి దగ్గర నుంచి బీజేపీ నేతలంతా సుప్రీం ధర్మాసనంపై విరుచుకు పడుతున్నారు. సుప్రీంకోర్టే ఆదేశాలు ఇస్తే.. ఇక పార్లమెంట్ మూసేసుకోవడం బెటర్ అంటూ ధ్వజమెత్తారు. ఇక బీజేపీ నేతల వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. సుప్రీంకోర్టును బీజేపీ నేతలు బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు.

# ఇంటలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్

%వెలగపూడి ఏప్రిల్22**ప్రజావినికిడి,**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంటలిజెన్స్ మాజీ చీఫ్, ఐఏఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టు అయ్యారు. విజయవాడ పోలీసులు ఆయనను హైదరాబాదులో అదుపులోకి తీసుకొన్నారు. ముంబై నటి, మోడల్ కాందాంబరి జెత్వానీ కేసులో పోలీసులు ఆయనను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు ఎందుకు అరెస్టు చేయలేదని గతంలోనే హైకోర్టు ప్రశ్నించిన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో మొదటి సారిగా గతంలో ఇంటలిజెన్స్ చీఫ్ గా పనిచేసిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది. బేగంపేటలోని ఆయన నివాసంలో ఏపీ సీఐడీ పోలీసులు నేటి ఉదయం ఆయనను అదుపులోకి తీసుకున్నారుగత ప్రభుత్వ హయాంలో ఆంజనేయులు ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పని చేశారు. ప్రస్తుతం పీఎస్ఆర్ ఆంజనేయులు సస్పెన్షన్‌లో ఉన్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసం నుంచి పోలీసులు ఏపీకి తరలిస్తున్నారు. జెత్వానీ కేసులో పూర్తిస్థాయిలో సీఐడీ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులుని విచారించనున్నారు. నటి జెత్వానీ తప్పుడు ఆరోపణలపై అరెస్టు, వేధింపులకు పాల్పడినందుకు సస్పెండ్ చేయబడిన ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులలో ఆయన ఒకరు.మరోవైపు ఇదే కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారులు క్రాంతి రాణా టాటా, విశాల్ గున్నీ కూడా నిందుతులుగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే వారిద్దరి హైకోర్టు ఇప్పటికే ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఆంజనేయులు మాత్రం ఇప్పటివరకూ బెయిల్ కోసం అప్పీల్ చేసుకోలేదు.కాగా గత ఆగస్టులో ఎన్టీఆర్ పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబుకు జెత్వానీ అధికారికంగా ఫిర్యాదు చేసింది. ఫిబ్రవరిలో తనపై ఫోర్జరీ, దోపిడీ కేసు నమోదు చేసిన





రాజకీయ నేత, సినీ నిర్మాత కేవీఆర్ విద్యాసాగర్‌తో అధికారులు కుట్ర పన్నారని ఆరోపించారు. సీనియర్ పోలీసు అధికారులు విద్యాసాగర్‌తో కుమ్మక్కై తనను, తన కుటుంబాన్ని వేధించారని, ముందస్తు నోటీసు లేకుండా అరెస్టు చేశారని, ముంబై నుంచి విజయవాడకు తీసుకువచ్చారని జెత్వానీ ఆరోపించారు. తనను, తన తల్లిదండ్రులను తీవ్రంగా అవమానించారని, చట్టవిరుద్ధంగా నిర్బంధించారని 40 రోజులకు పైగా జ్యుడీషియల్ కస్టడీలో ఉంచినట్లు పేర్కొన్నారు

# బరితెగించిన ఓ విద్యార్థిని

## టీచర్‌ను చెప్పుతో కొట్టిన వైనం



విశాఖపట్నంఏప్రిల్22**ప్రజావినికిడి,** కాలేజీ సమయంలో సెల్ ఫోన్‌ను వాడొద్దని లాగేసుకున్న లెక్చరర్‌ను ఓ విద్యార్థిని చెప్పుతో కొట్టింది. తన ఫోన్ లాగేసుకోవడానికి నువ్వెవరని అంటూ ఎదురుదాడి చేసింది. ఈ ఘటన భీమిలి పట్టణంలోని రఘు కాలేజీ జరిగింది. కాలేజీలో మొబైల్ ఫోన్లు విపరీతంగా వాడటం.. రీల్స్ చేస్తూ చదువులు అటకెక్కుతున్నాయి. ఈ క్రమంలోనే ఓ ఉపాధ్యాయురాలు.. విద్యార్థులను తీవ్రంగా మందలించింది. అయినా పిల్లల్లో మార్పు రాకపోవటంతో.. ఓ విద్యార్థిని సెల్ ఫోన్‌ను తీసుకున్నది. కాలేజీ అన్నాక కొన్ని కట్టుబాట్లు-.. కొంత క్రమ శిక్షణ అవసరం కదా.. ఆ ఉద్దేశంతోనే ఆ విద్యార్థిని మొబైల్ ఫోన్ తీసుకున్నది. ఈ విషయాన్ని ఓ విద్యార్థి చాలా చాలా సీరియస్‌గా తీసుకున్నది. క్లాస్ అయిపోయిన తర్వాత కాలేజీ క్యాంపస్ లోనే ఉన్న టీచర్ దగ్గరకు ఆవేశంగా వచ్చిన ఆ విద్యార్థిని.. నా మొబైల్ ఫోన్ ఇవ్వు అంటూ దబాయించింది. ఈ విషయంపైనే ఆ టీచర్ ఏదో చెప్పబోతుంటే.. తన కాలి చెప్పు తీసి బెదిరించింది.. అంతటితో ఆగలేదు.. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తన చెప్పుతో.. ఆ టీచర్ చెంప పగలగొట్టింది.. నువ్వు ఎవరు నా ఫోన్ తీసుకోవటానికి.. మా వాళ్లను ఎందుకు తిడుతున్నావ్ అంటూ గట్టిగట్టిగా అరుస్తూ టీచర్ ను చెప్పుతో కొట్టింది. ఈ విషయాన్ని గమనించిన చుట్టు-పక్కల ఉన్న టీచర్స్ ఆ అమ్మాయిని పట్టుకుని పక్కకు తీసుకెళ్లారు. టీచర్ అంటే భయం లేదు.. భక్తి అంతకన్నా లేదని తేలింది.

# కార్పోరేట్ కాలేజీల ప్రకటనల్లో స్టార్లు

## అల్లు అర్జున్, శ్రీలీలలపై విద్యార్థి సంఘాల ఆగ్రహం



విజయవాడ,ఏప్రిల్22**ప్రజావినికిడి,** ఇటీవల ఐఐటి ,జేఈఈ ఫలితాలు వచ్చాయి. ఈ సందర్భంగా కార్పొరేట్ కాలేజీలు స్టార్స్ తో ప్రకటనలను గుప్పించడంపై వామపక్ష విద్యార్థి విభాగం ఎ.ఐ.ఎస్.ఎఫ్. మండిపడింది. అయ్యింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ హీరోయిన్ శ్రీలీలపై ఫైర్ అయ్యింది. ఎందుకంటే వీరిద్దరూ కార్పొరేట్ కాలేజీలకు బ్రాండ్ అంబాసిడర్స్ వ్యవహరిస్తున్నారు. అయితే... వారు ఏ కాలేజీలను ప్రమోట్ చేస్తున్నారో... ఆ యా విద్యాసంస్థలు తప్పుడు ప్రకటనలు చేస్తున్నాయని ఎ.ఐ.ఎస్.ఎఫ్. ఆరోపించింది. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన నటీనటులపై కేసులు పెట్టినట్టుగానే వీరిపైన కూడా క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేసింది. కాలేజీలు, వాటి యాజమాన్యం చేసే దారుణాలను పట్టించుకోకుండా కేవలం కోట్ల పారితోషికానికి ఆశపడి ఇలాంటి ప్రకటనలు చేయడం తగదని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ విజయవాడ సిటీ కౌన్సిల్ తెలిపింది. సహజంగా స్టార్స్ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రమోట్ చేస్తే... అక్కడ విద్యా, వసతి సౌకర్యాలు బాగుంటాయని విద్యార్థులు భావిస్తారని, కానీ కాలేజీలో చేరిన విద్యార్థుల జీవితాలతో ఆ యా సంస్థలు ఆడుకుంటున్నాయని వాపోయింది. వీరు నటించే యాడ్స్ కారణంగా విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అల్లు అర్జున్, శ్రీలీలపై చర్యలు తీసుకోవాలని ఎ.ఐ.ఎస్.ఎఫ్. డిమాండ్ చేసింది. కార్పొరేట్ కాలేజీలు ప్రభుత్వ నిబంధనలకు నీళ్ళు వదిలి, లక్షలు ఆర్జించడమే పరమావధిగా వ్యవహరిస్తున్నారు. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ, లక్షలాది మంది విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారి నిర్వహిస్తున్న హాస్టల్స్ లో కనీస వసతులు కూడా ఉండకపోవడంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఎ.ఐ.ఎస్.ఎఫ్. పేర్కొంది. ఇలాంటి కార్పొరేట్ కళాశాల అకృత్యాలను వాటి బ్రాండ్ అంబాసిడర్స్ గా వ్యవహరించే నటీనటులు గమనించాలని, చాలా కాలేజీలు ఎక్కడో నార్త్ లో వచ్చిన ర్యాంకులను తమ విద్యా సంస్థలకు వచ్చినట్టుగా చూపిస్తున్నారని, వీటి నిజానిజాల నిగ్గు తేల్చాల్సి ఉందని వారు డిమాండ్ చేశారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం చంద్రబాబు

## కేంద్రమంత్రి అమిత్ షాతో రాజ్యసభపై చర్చ?

## కేంద్రమంత్రి పాటిల్‌తో బనకచర్లపై ప్రతిపాదనలు



న్యూఢిల్లీ ఏప్రిల్22**ప్రజావినికిడి,**పర్యటనలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు బిజీబిజీగా గడిపారు. పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించిన సీఎం చంద్రబాబు.. కేంద్ర హోంశాఖ మంత్రితో కీలక చర్చలు జరిపారు.. ప్రధానంగా రాజ్యసభ ఉప ఎన్నికలపై చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఏపీ నుంచి ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని భర్తీ చేసే అంశంపై నిర్ణయం తీసుకున్నట్టుగా సమాచారం.. విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం భర్తీపై ప్రధానంగా చర్చ జరిగినట్టుగా చెబుతున్నారు.. నామినేషన్ దాఖలుకు ఈ నెల 29వ తేదీ తుది గడువు ముగియనుంది. ఇప్పటి వరకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మొత్తం నలుగురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేశారు.. మోపిదేవి వేంకట రమణ, బీద మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్య, విజయసాయి రెడ్డి.. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామాలు చేయగా, ఇప్పటికి మూడు స్థానాలు భర్తీ చేశారు.. ఇక, మిగిలిపోయిన నాల్గో స్థానం భర్తీపై బీజేపీ, టీడీపీ మధ్య చర్చలు జరిగాయని తెలుస్తోంది..ఖాళీ అయిన స్థానాలకు ఇద్దరు టీడీపీ నుంచి రాజ్యసభ సభ్యులుగా సానా సతీష్, బీద మస్తాన్ రావు ఎన్నిక కాగా, మూడవ స్థానాన్ని బీజేపీ.. ఆర్ కృష్ణయ్యతో భర్తీ చేసింది.. నాలుగవ స్థానాన్ని భర్తీ చేసే అంశంపై ఈ రోజు బీజేపీ అగ్రనేత, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాతో టీ-డీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు కీలక సమాలోచనలు చేశారు.. దీనిపై ఈరోజో..రేపో.. అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందంటున్నారు..ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీలో కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్‌పాటిల్‌తో భేటీ- అయ్యారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా ఎంపీలు పాల్గొన్నారు. మే 2న ప్రధాని మోదీ అమరావతి రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై అమిత్‌షాతో చంద్రబాబు చర్చించారు.



# రావుబహద్దూర్‌గా సత్యదేవ్

యంగ్ హీరో సత్యదేవ్ గురించి పరిచయం అక్కర్లేదు. క్యారెక్టర్ అర్టిస్ట్‌గా ఎంట్రీ ఇచ్చి ప్రజంట్ హీరోగా మంచి మంచి కథలు ఎంచుకుంటున్నారు సత్యదేవ్. 'బ్రోచేవారెవరురా', 'ఇస్మార్ట్ శంకర్' , 'సరిలేరు నీకెవ్వరు' వంటి బ్లాక్ బస్టర్ మూవీస్‌తో గుర్తింపు పొంది.. తర్వాత 'బ్లఫ్ మాస్టర్' మూవీ తో హీరోగా మారిన సత్యదేవ్ 'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య', మూవీ లో అద్భుతంగా పెర్ఫార్మ్ చేసి ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. తర్వాత 'గుర్తుందా శీతాకాలం', 'తిమ్మరుసు', 'గాడ్సే' వంటి మూవీస్ లో నటించి మంచి గుర్తింపు సంపాదించుకున్నాడు. చివరగా 'జీబ్రా' మూవీతో అలరించిన సత్య ప్రజంట్ మరో ప్రాజెక్ట్ తో రాబోతున్నాడు. కేరాఫ్ కంచరపాలెం', 'ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య' సినిమాతో ఆకట్టుకొన్న దర్శకుడు వెంకటేష్ మహాతో మూవీ చేస్తున్నాడు ఈ యంగ్ హీరో. అయితే తాజాగా మూవీ టీం ఈ ప్రాజెక్ట్‌కి 'రావు బహదూర్' అనే టైటిల్‌ని ఖరారు చేశారు. అయితే ఈ మూవీలో సత్యదేవ్ గెటప్, క్యారెక్టరైజేషన్ మునుపెన్నడు చూడని విధ్ధంగా విచిత్రంగా ఉంటుందని తెలుస్తోంది. దాదాపు రూ.25 కోట్లతో ఈ సినిమా రూపొందిస్తున్నారు. సత్యదేవ్‌పై ఇంత పెట్టుబడి పెట్టడం అంటే చిన్న విషయం కాదు. కథని నమ్మి నిర్మాతలు చేస్తున్న రిస్క్ అనుకోవాలి. సత్యదేవ్ టాలెంటెడ్ యాక్టర్ ఇందులో అనుమానం లేదు. తనకో కమర్షియల్ హిట్ అవసరం.. అందుకే నిర్మాత రిస్క్ చేస్తున్నట్లు-న్నారు.

# ఆస్కార్ నిబంధనల్లో మార్పులు

## ఎఐ చిత్రాలకుకూడా అవార్డుల్లో చోటు

సరికొత్త నిబంధనలతో వచ్చేయేడు ఆస్కార్ వేడుక జరగనుంది. చిత్రాల ఎంపికలోనూ మార్పులు, చేర్పులు చోటుచేసుకోబుతున్నాయి. సినీ పరిశ్రమ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల వేడుక వివరాలు తాజాగా అకాడమీ వెల్లడించింది. 98వ ఆస్కార్ అవార్డుల వేడుక 2026 మార్చి 15న జరగనున్నట్లు తెలిపింది, అలాగే ఈసారి కొన్ని కొత్త నిబంధనలను ప్రవేశ పెట్టింది. ఆస్కార్ కోసం పోటీ పడనున్న చిత్రాల జాబితాను 2026 జనవరి 22న ప్రకటించనున్నట్లు- అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ వెల్లడించింది. కొన్ని కేటగిరీల్లో ఓటింగ్ విధానంలో మార్పులు చేసినట్లు తెలిపింది. నామినేట్ చేసిన ప్రతి చిత్రాన్ని అకాడమీ సభ్యులు కచ్చితంగా వీక్షించాలని పేర్కొంది. అలాగే అచీవ్‌మెంట్ ఇన్ కాస్టింగ్ అనే కేటగిరీని ప్రవేశపెట్టినట్లు తెలిపింది. ఈ కేటగిరీకి రెండు దశల్లో ఓటింగ్ పక్రియ ఉండనున్నట్లు వెల్లడించింది. ఫైనల్ ఓటింగ్ ముందు కాస్టింగ్ డైరెక్టర్లకు కొన్ని రౌండ్ల టెస్టింగ్ ఉంటుందని వెల్లడించింది.

చిత్ర పరిశ్రమలో పెరుగుతోన్న టెక్నాలజీని దృష్టిలోపెట్టుకున్న అకాడమీ.. ఈసారి ఏఐ ఉపయోగించి తీసిన చిత్రాలను కూడా పరిగణనలోకి తీసుకోనున్నట్లు వెల్లడించింది. అయితే ఇది ఇతర చిత్రాలపై ప్రభావం చూపదని పేర్కొంది. ఏఐ చిత్రాల కంటే మామూలు వాటికే ఎక్కువ ప్రాధాన్యం ఉంటు-ందని అకాడమీ తెలిపింది. మానవ మేధస్సుకే తొలిప్రాధాన్యం ఉంటు-ందని వెల్లడించింది. లాస్ ఏంజెలెస్‌లోని డాల్బీ థియేటర్‌లో ఈ 98వ ఆస్కార్ వేడుక జరగనుంది. 2025 జనవరి నుంచి డిసెంబర్ వరకు విడుదలైన చిత్రాలు పోటీ-పడనున్నాయి. అయితే మ్యూజిక్ కేటగిరీలో మాత్రం తుది గడువు 2025 అక్టోబర్ 15గా నిర్ణయించింది.




# బాలీవుడ్ సంచలన క్రైమ్ థ్రిల్లర్ లో శ్రీలీల

తెలుగమ్మాయి శ్రీలీల బాలీవుడ్ ప్రయాణం మొదలైన సంగతి తెలిసిందే. ఆషీకీ 3తో అమ్మడు హిందీ చిత్ర పరిశ్రమలోకి అడుగు పెడుతుంది. కిసిక్ బ్యూటీగా పాన్ ఇండియాలో సంచలనమైన తర్వాత వచ్చిన అవకాశం ఇది. దీంతో ఈ బ్యూటీఫుల్ లవ్ స్టోరీలో అమ్మడు ఎలా అలరిస్తుంది? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రం సెట్స్ లో ఉండగానే అమ్మడు మరో బాలీవుడ్ ఛాన్స్ అందుకున్నట్లు తెలుస్తోంది.

అయితే ఇది సంచలన వెబ్ సిరీస్ కావడం విశేషం. షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో రాజ్ అండ్ డీకే తెరకెక్కించిన ఫర్జీ ఎంత వెబ్ సిరీస్ ఎంత పెద్ద విజయం సాధించిందో తెలిసిందే. ఇందులో దొంగనోట్లు ముద్రించే వ్యక్తి పాత్రలో షాహిద్ నటన..ఆహార్యం ఎంతగానో అలరించింది. దీంతో ఇటీవలే ఈ సిరీస్ కు సీక్వెల్ గా పర్జీ 2ని కూడా ప్రకటించారు. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయి.డిసెంబర్ లో షూటింగ్ ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నారు. దీనిలో భాగంగా షాహిద్ కి జోడీగా శ్రీలీలను పరిశీలిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. బాలీవుడ్ లో కొంత మంది యంగ్ భామలను ఇప్పటికే స్క్రీనింగ్ చేసినప్పటికీ వాళ్లకన్నా శ్రీలీల పర్ఫెక్ట్ గా ఆ రోల్ కి సూటువుతుందట. దీంతో ఆ పాత్రకు శ్రీలీల దాదాపు ఎంపిక ఖరారైనట్లేనని అంటున్నారు. మరి ఈ విషయాన్ని మేకర్స్ ధృవీకరించాలి.ఇప్పటి వరకూ రాజ్ అండ్ డీకే సౌత్ నుంచి సమంతకు పెద్ద పీట వేసారు. ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ లో అవకాశం ఇచ్చారు. అటుపై సీటాడెల్ లోనూ సమంతనే తీసుకున్నారు. కానీ ప్యామిలీ మ్యాన్ 3 లో ఛాన్స్ ఇవ్వలేదు. ప్రకటించిన సీటాడెల్ 2ని రద్దు చేసారు. కొత్తగా ఇప్పుడు రాజ్ అండ్ డీకే తమ వరల్డ్ లోకి శ్రీలీలను ఆహ్వానించడం ఇంట్రెస్టింగ్ గా మారింది. శ్రీలీల అక్కడా ప్రూవ్ చేసుకోగల్గితే రాజ్ అండ్ డీకే తో చాలా కాలం పాటు పనిచేసే అవకాశం ఉంటుంది.




# ఏప్రిల్ 25న థియేటర్స్ లో విడుదల కానున్న "హలో బేబీ"

ప్రజావినికిడి, (హైదరాబాద్):
ఇటీవల సోలో క్యారెక్టర్ తో సినిమాలు బాగానే వస్తున్నాయి. సోలో క్యారెక్టర్ తో హలో బేబీ సినిమా ఏప్రిల్ 25న థియేటర్స్ లో విడుదల కాబోతోంది.కాంద్రేగుల ఆదినారాయణ నిర్మాణంలో రామ్ గోపాల్ రత్నం దర్శకత్వంలో కావ్య కీర్తి సోలో క్యారెక్టర్ గా హలో బేబీ అనే సినిమా తెరకెక్కింది. ఒక్క క్యారెక్టర్ తో హ్యాకింగ్ కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కింది.రమణ కె సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమాకు సుకుమార్.పి సంగీతం అందించారు. సాయిరాం తాటిపల్లి ఈ సినిమాకు ఎడిటర్. సరికొత్త కాన్సెప్ట్ తో హలో బేబీ సినిమా ఏప్రిల్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా మోషన్ పోస్టర్,సాంగ్స్,ట్రైలర్ కు మంచి స్పందన లభించింది.సినిమా కూడా ప్రేక్షకులను అలరిస్తుందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు.తాజాగా హైదరాబాద్ లో జరిగిన పురస్కార్ నంది అవార్డ్స్ వేడుకల్లో హలో బేబీ సినిమాలో నటించిన కావ్య కీర్తి నటనకు గాను పురస్కార్ నంది అవార్డు దక్కింది.ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ రాజేంద్ర, మహర్షి రాఘవ.. పలువురు ప్రముఖుల చేతుల మీదుగా కీర్తి కావ్య ఈ అవార్డు అందుకుంది.



# ఫ్రాంచైజీల్లో హిట్ స్ట్రాటజీ వేరే లెవెల్



మిగతా ఫ్రాంఛైజీలకు, సీక్వెల్స్‌తో పోలిసేహిట్‌యూనివర్స్‌కున్న ప్రత్యేకతే వేరు. చాలా వరకు సీక్వెల్స్ రెండు లేదా మూడు పార్ట్స్ అవ్వగానే ఎండ్ కార్డ్ వేయాల్సిందే. పెద్దగా చెప్పడానికి, కంటిన్యూ చేయడానికి ఏమీ ఉండదు. ఆడియన్స్ కూడా బోర్ ఫీలవుతారు. కానీ హిట్ సిరీస్ మాత్రం ఇందుకు పూర్తి భిన్నం. ఎందుకంటే ఇదొక డిఫరెంట్ జానర్ మూవీ ఫ్రాంఛైజీ. 2020లో ఫస్ట్ మూవీ హిట్ ద ఫస్ట్ కేస్‌ని విడుదల చేశారు. ఇందులో విశ్వక్‌సేన్ విక్రమ్ రుద్రరాజు అనే పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించి ఆకట్టుకున్న విషయం తెలిసిందే. మర్డర్ మిస్టరీ నేపథ్యంలో శైలేష్ కొలను రూపొందించగా నాని నిర్మించారు. హిట్ సిరీస్‌లో మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా విశ్వక్‌సేన్‌కు హీరోగా మంచి గుర్తింపుని అందించింది. హీరోగా విశ్వక్ మార్కెట్‌ని కూడా భారీగా పెంచేసి అతని కెరీర్‌లోనే డిఫరెంట్ ఫిల్మ్‌గా నిలిచింది. రూ.6 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తే బాక్సాఫీస్ వద్ద రూ.11 కోట్లకు మించి వసూళ్లని రాబట్టింది. దీని తరువాత ఇదే ఫ్రాంచైజీని కొనసాగిస్తూ హిట్ ద సెకండ్ కేస్ పేరుతో మరో సినిమా వచ్చింది. అడివి శేష్ ఇందులో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించాడుమీనాక్షీ చౌదరి హీరోయిన్‌గా నటించగా సైకో థ్రిల్లర్‌గా దీన్ని తెరకెక్కించారు. రూ.15 కోట్లతో నిర్మిస్తే అడివి శేష్, నాని క్రేజ్ కారణంగా ఈ మూవీ రూ.42 కోట్లు కలెక్ట్ చేసి ట్రేడ్ వర్గాలని ఆశ్చర్యపరిచింది. ఈ మూవీ ఎండింగ్‌లో హిట్ ద థర్డ్ కేస్‌కి సంబంధించిన విజువల్స్‌ని చూపించడం, ఇందులో నాని రూత్‌లెస్ కాప్ అర్జున్ సర్కార్‌గా పవర్‌ఫుల్ క్యారెక్టర్ లో కనిపించనున్నాడని క్లారిటీ ఇవ్వడంతో హిట్ 3పై అంచనాలు తారా స్థాయికి చేరాయి. ఇప్పటి వరకు విడుదలైన హిట్ 3 ప్రచార చిత్రాలు సినిమాపై మరింత హైప్‌ని క్రియేట్ చేశాయి. ఓవర్సీస్‌లో ఇప్పటికే రికార్డుల మోతమోగించడం మొదలు పెట్టిన ఈ సినిమా మే 1న భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. నాని కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లని రాబట్టే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్న ఈ మూవీ ఎండింగ్‌లో హీరో కార్తి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. అంటే హిట్ ఫోర్త్ కేస్‌లో కార్తీ హీరోగా కనిపించనున్నాడన్నమాట. ఇదే యూనివర్స్‌లో నందమూరి బాలకృష్ణ కూడా కనిపించే అవకాశం ఉందని ఇన్ సైడ్ టాక్. మిగతా సిరీస్‌లకు హిట్ సిరీస్‌కున్న ప్రత్యేకత కారణంగా దీని ఫ్రాంఛైజీలు నిర్మాతగా నానికి, డైరెక్టర్‌గా శైలేష్ కొలనుకు బోర్ కొడితే తప్ప హిట్ ఫ్రాంఛైజీలకు బ్రేక్ పడే అవకాశమే లేదు. అంటే హిట్ ఫ్రాంఛైజీ నుంచి వరుసగా సిరీస్‌లు వస్తూనే ఉంటాయన్నమాట

# మీ కలలను నిజం చేసుకోవాలనుకుంటున్నారా...

## అందుకు 'వేవ్స్' ఉందిగా!: చిరంజీవి

**కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మే 1 నుంచి 4 వరకు వేవ్స్ సమ్మిట్**
**ముంబయిలోని జియో కన్వెన్షన్ సెంటర్ లో కార్యక్రమం**
**ప్రపంచస్థాయి ఆడియో విజువల్ దిగ్గజాల రాక**
**ఔత్సాహికులకు పిలుపునిచ్చిన మెగాస్టార్ చిరంజీవి**

ప్రపంచ స్థాయి ఆడియో విజువల్ ఎంటర్టయిన్మెంట్ శిఖరాగ్ర కార్యక్రమాన్ని తొలిసారిగా భారత్ లో నిర్వహించనున్నారు. వేవ్స్ (WAVES )పేరిట కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ భారీ ఈవెంట్ లో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కూడా పాలుపంచుకుంటున్నారు. చిరంజీవి వేవ్స్ సలహా సంఘంలో సభ్యుడిగా ఉన్నారు. ముంబయిలోని జియో కన్వెన్షన్ సెంటర్ లో మే 1 నుంచి 4వ తేదీ వరకు ఈ వేవ్స్ సమ్మిట్ జరగనుంది.

ఈ కార్యక్రమం గురించి తాజాగా ఓ ప్రోమో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటూ ఔత్సాహిక కళాకారులకు చిరంజీవి పిలుపునిచ్చారు. "ఒక్కోసారి అనిపిస్తుంటుంటుంది... నేను కాలేజీలో స్టేజి ఎక్కి నాటకం వేయకపోయి ఉంటే ఏమై ఉండేవాడ్నో. మీలో చాలామందికి తెలుసు... ఆంధ్రప్రదేశ్ లోని మొగల్తూరు అనే చిన్న గ్రామం నుంచి పెద్ద ఆశలతో నేను సినీ రంగానికి వచ్చాను. కాలేజీలో వేసిన చిన్న నాటకంతో నా నటనా ప్రస్థానం ప్రారంభమైంది. నటుడ్ని అవ్వాలన్న పెద్ద




కలతో ఆ రోజు స్టేజి ఎక్కి నాటకం ద్వారా తొలి అడుగు వేశాను. ఇప్పుడు మీ వంటి ఔత్సాహికులకు వేవ్స్ తొలి వేదిక. వేవ్స్ ద్వారా కలలు సాకారం అవుతాయి... వేవ్స్ ద్వారా అవకాశాలు లభిస్తాయి. మీరు ఊహించకపోవచ్చు... ఇదే మీ లైఫ్ లో టర్నింగ్ పాయింట్ కావొచ్చు. ఇప్పుడు చెప్పండి... మీరు దిగ్గజాలను కలుసుకోవాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం... http://www.wavesindia.org/ పోర్టల్ లో మీ వివరాలను రిజిస్టర్ చేయించుకోండి... వేవ్స్-2025లో పాల్గొనండి... దీన్ని మీ లాంచ్ ప్యాడ్ లా మలుచుకోండి" అని చిరంజీవి ఆ వీడియోలో పిలుపునిచ్చారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613